ప్రజల మాట
ప్రగతి బాట






దస్తురాబాద్ : నినాదాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు



పెంబి : ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు




ఖానాపూర్‌రూరల్ : సింగాపూర్ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ శ్రేణులు

ఖానాపూర్, అక్టోబర్ 28 : ఉట్నూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు నేతృత్వంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు శనివారం ఖానాపూర్ నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో వెళ్లిన నాయకులు ముందు గా గాంధీనగర్‌లోని తన నివాసం నుంచి వాహ నాలను జెండా ఊపి ప్రారంభించారు. పలు వార్డుల నుంచి కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు ఉత్సహంగా వాహనాల్లో వెళ్లారు. బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రాజగంగన్న, సురేశ్, నాయకులు జన్నారపు శంకర్, గంగాధర్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.



ఖానాపూర్ : ఉట్నూర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 28: ఉట్నూర్‌లో జరిగిన ఆశీర్వాద సభకు ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివెళ్లారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో భారీగా జనం కదిలారు. సత్తనపల్లి సర్పంచ్ గూగ్లావత్ రమేశ్, చిన్నం రవి, రామకృష్ణ, పులివేని సత్యనారాయణ, చిలివేరి మల్లేశ్, గుమ్ముల లింగన్న, పెద్దిరాజు, గడ్డం శ్రీనివాస్, సిరిపురం మహేశ్, నర్సింగ్, బల్లం రమేశ్, ఎర్రన్న, అంజన్న, నాయకులు పాల్గొన్నారు.

**కడెంలో..**

కడెం, అక్టోబర్ 28 : ఉట్నూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు కడెం మండలం బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో ద్వారా తరలివెళ్లారు. కడెం మండలం నుంచి పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జొన్నల చంద్రశేఖర్, మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు తరలివెళ్లినట్టు తెలిపారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, అక్టోబర్ 28 : ఉట్నూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు.

**పెంబిలో..**

పెంబి, అక్టోబర్ 28 : ఉట్నూర్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భుక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, సుదర్శన్, సుధాకర్, మహేందర్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్, మహేందర్, ఇస్మాయిల్, రమేశ్, శ్రీనివాస్, విలాస్, గోవింద్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.




కడెం: దిల్దార్‌నగర్ నుంచి ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న నాయకులు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

## వైభవంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 28 : సూర్జాపూర్‌లో లక్ష్మీవేంకటేశ్వర స్వామి జాతర, రథోత్సవం వైభవంగా జరిగింది. శనివారం పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు రథాన్ని లాగారు. జాతరకు ఆదిలాబాద్, కరీంనగర్, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. స్వామికి భక్తులు కట్నాలు, కానుకలు సమర్పించారు. జడ్పీటీసీ ఆకుల రాజమణి, సర్పంచ్ చెప్యాల అనురాధ, ఎంపీటీసీ జంగిలి స్వప్న, మేడంపల్లి సర్పంచ్ గూగ్లావత్ రాజేందర్, ఆకుల వెంకగౌడ్, వెంకట్రాజం, మాజీ జడ్పీటీసీ రామునాయక్, జంగిలి రాజేందర్, బక్కి కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్రంభీం వర్ధంతి

దస్తురాబాద్, అక్టోబర్ 28 : చెన్నూర్ గ్రామంలో శనివారం కుమ్రం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్పర్సన్ రామగుడు రమేశ్ రావు,సర్పంచ్ బాదం నిరోషాలక్ష్మీరాజం,నాయకులు దాసరి సుధాకర్, మునేసుల శైలేందర్, లాసెట్టి శ్రీనివాస్,గ్రామ పటేళ్లు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.



కుమ్రంభీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు,ఆదివాసీ నాయకులు, మహిళలు

# ఘనంగా వాల్మీకి జయంతి

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 28 : వాల్మీకి మహర్షి జయంతిని ఖానాపూర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. వాల్మీకిని ప్రతి ఒక్కరు స్మరించు కోవా లని వక్తలు పేర్కొన్నారు. ఐబి చౌరస్తా నుంచి వాల్మీకి చిత్రపటంతో మంగళహారతులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు ఆకుల నారాయణ, నర్ర చందు, నర్ర శేఖర్, మూల రాజేందర్, వేల్పుల నవీన్, ఆకుల సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



దస్తురాబాద్ : దేవునిగూడెంలో వాల్మీకి మహర్షి జయంతిలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలి**

దస్తురాబాద్, అక్టోబర్ 10 : ఎన్నో మానవతా విలువలు కలిగిన రామాయణాన్ని రచించిన వాల్మీ మహర్షి భావి తరాలకు ఆదర్శమని, ప్రతి ఒక్కరూ వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, వాల్మీకి సంఘం పెద్దలు కోరారు. దేవునిగూడెంలో శనివారం వాల్మీకి కులస్తుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు. వాల్మీకి సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌టౌన్ : వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రతినిధులు

## అక్రమంగా డబ్బు తరలిస్తే చర్యలు

దస్తురాబాద్, అక్టోబర్ 28 : అక్రమంగా డబ్బులు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. కార్లు, బైక్‌లు, తదితర వాహనాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. అక్రమంగా మద్యం, గుడుంబా, డబ్బులు తరలించిన వారిపై చట్ట పరమైన కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సురేందర్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.